లష్కర్‌లో మరో రెండు దవాఖానాలు

● డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



ఆస్పత్రుల నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులను చూపిస్తున్న పద్మారావుగౌడ్

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి మరో రెండు దవాఖానాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అధునాతన భవన నిర్మాణాలు, వసతుల కల్పన కోసం రూ.27 కోట్లను వైద్యారోగ్య మంత్రిత్వశాఖ మంజూరు చేసింది. సీతాఫల్‌మండిలో కుట్టివెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం గతేడాది రూ.13 కోట్లు విడుదల చేయగా నెల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. తాజాగా అడ్డగుట్ట, లాలాపేటలో రెండు ఆసుపత్రులకు నిధులు మంజూరు కావడంతో నియోజకవర్గంలో ఏడాది కాలంలో మూడు కొత్త అధునాతన ఆసుపత్రులు అందుబాటులోకి రానున్నట్టు శాసనసభ డిప్యూటీ స్పీకర్ టీ.పద్మారావుగౌడ్ వెల్లడించారు. సోమవారం సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు విద్య, వైద్య సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను మంజూరు చేయించడంతో పాటు రూ.30 కోట్ల వ్యయంతో అధునాతన భవనాలు నిర్మిస్తున్నామన్నారు. అడ్డగుట్టలో ఆసుపత్రి నిర్మాణం కోసం 2004లో తాను తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా నిధులు మంజూరు చేయించామని మాణికేశ్వరీనగర్‌లోనూ ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా చర్యలు ప్రారంభమయ్యాయన్నారు. స్థలం కేటాయించేందుకు ఓయూ యాజమాన్యం అంగీకరించిందని చెప్పారు. ఇదిలా ఉండగా ఉస్మానియా యూనివర్సిటీ రహదారిపై రద్దీని తగ్గించేందుకు అప్రోచ్‌రోడ్డు నిర్మాణం కోసం మంత్రి కేటీఆర్ ఆమోదం తెలిపినట్టు ఆయన చెప్పారు. అడిక్‌మెట్ నుంచి విద్యానగర్‌వైపు రోడ్డు నిర్మించేందుకు రూ.16 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని పద్మారావుగౌడ్ ప్రకటించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు లింగాని ప్రసన్నలక్ష్మి, సామల హేమ, టీఆర్ఎస్ నాయకులు తీగుళ్ల కిషోర్, రామేశ్వర్‌గౌడ్, లింగాని శ్రీనివాస్, జలంధర్‌రెడ్డి, రాజ సుందర్, సుంకు రాంచందర్ పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

చిలకలగూడ: అర్హులైన వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ కోరారు. డివిజన్ పరిధి మహ్మద్‌గూడ అక్బర్ హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు శిబిరాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. వివిధ ప్రాంతాల్లో ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేశామని 18 ఏళ్లు నిండిన వారంతా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. నమోదుతోపాటు పేరు, చిరునామా మార్పు, ఓటు హక్కు కలిగి ఉన్నారా లేదా అనేది వెబ్‌పోర్టల్‌లో పరిశీలించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శైలేందర్, అజీజ్, కరీంలాలా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాంగోపాల్‌పేట్: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోటా నీలిమా అన్నారు. సోమవారం ఆవులమందలో రాంగోపాల్‌పేట్ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతి డివిజన్‌లో కార్యాలయాలను ఏర్పాటు చేసి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. ఇదే బస్తీలో రెండు నెలల క్రితం ఓ బాలిక నాలాలో పడి చనిపోతే దాని గురించి ఎవరు పట్టించుకోలేదని, ఇంకా ఆ పనులు పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగరాజు, సందీప్ ముదిరాజ్, శ్యాం, ఉషా, రజిని, మనీష్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అభివృద్ధి కుంటుపడింది'

రసూల్‌పురా: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అభివృద్ధి కుంటుపడిందని బోర్డు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ ఆరోపించారు. సోమవారం బోర్డు ఏడో వార్డు ఎస్పీ కాలనీలో లైబ్రరీని ఆయన ప్రారంభించి మాట్లా డారు. గత తొమ్మిదేళ్లలో బోర్డు పరిధిలో అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. సమాజానికి మంచి నాయకుడు అవసరమని వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఎస్పీ కాలనీలో కాలనీ లే ఆవుట్ స్థలాలతో పాటు కంటోన్మెంట్ బోర్డుకు చెందిన ఖాళీ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం జాతీయ జెండాలు అందజేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ప్రశాంత్, మనోహర్, వాసుదేవన్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఒలిఫెంటా బ్రిడ్జిపై నుంచి పడి ఇద్దరికి గాయాలు

రాంగోపాల్‌పేట్: మద్యంమత్తులో ఇద్దరు ఒలిఫెంటా బ్రిడ్జిపై నుంచి పడి గాయాలకు గురైన ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 25 ఏళ్ల వయస్సుండే ఇద్దరు వ్యక్తులు సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఒలిఫెంటా బ్రిడ్జిపై నుంచి కింద రోడ్డుపై పడిపోయారు. ఆ సమయంలో ఎలాంటి వాహనాలు రాకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను గాంధీ ఆస్పత్రికి తరలించారు. పై నుంచి ప్రమాదవశాత్తు పడిపోయారా? లేక మద్యం మత్తులో జరిగిన గొడవలో కింద పడ్డారా అనేది పూర్తిగా తెలియరాలేదు. గాయపడ్డ వారి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు పేర్కొన్నారు.

తల్లి మందలించిందని బాలుడి అదృశ్యం



ఆన్ష్

అడ్డగుట్ట: టీవీ చూస్తున్నాడని తల్లి మందలించడంతో బాలుడు అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ దయాకర్ వివరాల ప్రకారం.. తుకారాంగేట్ గడ్డమీది బస్తీకి చెందిన ఆన్ష్ (12) ఓ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. అస్తమానం టీవీ చూస్తున్నాడని తల్లి మందలించడంతో ఈ నెల 12న రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి ఎంతకీ ఇంటికి రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు తెలిసిన వారితో వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో బాలుడి తల్లి రేఖ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పనికి వెళ్లిన వ్యక్తి..



అనంతకుమార్

బౌద్ధనగర్: పనికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ముషీరాబాద్‌లోని బాపూజీనగర్‌కు చెందిన పెయింటర్ అనంత కుమార్ (32) మే 9న పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన అనంత కుమార్ ఎంతకీ రాలేదు. ఆందోళనకు గురైన అతని భార్య నీరజ ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. బంధువులు, స్నేహితులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

గద్దర్, జహీర్ అలీఖాన్ మరణం తీరని లోటు

సికింద్రాబాద్: తెలంగాణ ఉద్యమకారులు గద్దర్, జహీర్‌అలీఖాన్ సంస్మరణ సభ సీతాఫల్‌మండి బీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం రాత్రి జరిగింది. సీపీఐ సికింద్రాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సంసర్మరణ సభలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరసింహ మాట్లాడారు. ఇరువురు ఉద్యమకారుల మరణం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలకు తీరని లోటన్నారు. ఇరువురు నాయకులు సమాజంలోని అసమానతలు, హింస, దోపిడీకి వ్యతిరేకంగా పోరా డిన నేతలని గుర్తు చేశారు. సభలో ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ బృందం ఆలపించిన గద్దర్ విప్లవ గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్, చాయాదేవి, స్టాలిన్ రాజనరసింహ, కోట శ్రీనివాస్, వల్లారపు శ్రీనివాస్, మయబ్రహ్మ నరింహ పాల్గొన్నా రు.

PUBLIC NOTICE

The General Public is here by Informed that my client Smt. Kalam Venkata Swapna Sudha W/o. Sri. Kalam Rajesh, Aged 34 years, Occupation: Housewife, R/o. H.No. 1-36, Dosapadu West Godavari, Andhra Pradesh - 534442, he got the schedule of property through a registered Gift Settlement Deed No. 1558/2023, Dated 19-05-2023, with the office of SRO, Maredpally. The Link Document of the Schedule of Property i.e., Registered Sale Deed No. 653/2021, Dated 10-02-2021, with the office of SRO, Maredpally was Lost. If anybody found / traced the above said original document to be returned the same to my client or at my office.

If any person/s, Financial Institutions, Banks having any right title, claim or objections in respect of the below mentioned property may Contact the undersigned within seven (7) days from the date of publication of this notice with documentary evidence to substantiate their claim. After the expiry of Seven Days period no claim or whatsoever shall be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Residential House Bearing Municipal No.12-15-522 (PTIN No.1181212785) Consisting of Ground and First Floors, admeasuring 90 Square Yards or 75.24 Square Feet, with Built-up area 1400Sq. Feet of R.C.C. Situated of Manikeshwari Nagar, Near O.U. Campus, Secunderabad, Hyderabad District, Telangana State, and **bounded by: North:** 20'-0" Wide Road, **South:**Neighbour's House, **East:** House No. 12-15-521, **West:** House No. 12-15-523.

Sd/- CHANDRA SEKHAR SUNKU
Advocate
H.No. 83-191/136 (188/C),
Vengal Rao Nagar Colony,
Hyderabad - 500 038.
PH No. 9247408839

Hyderabad
Date: 14-08-2023

దేశ విభజన నిజాలు భావితరాలకు అందిస్తాం

బన్సీలాల్‌పేట్: దేశ విభజన సందర్భంగా జరిగిన మరణహోమంలో ఎంతో మంది మరణించారని పలువురు వక్తలు ఆరోపించారు. మోండా మార్కెట్ డివిజన్ మారుతీ వీధి నుంచి స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ నాయకులు మౌన ప్రదర్శన నిర్వహించారు. అంతకు ముందు కొంతం దీపికా నరేష్, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యాం సుందర్ గౌడ్, టి. రాజశేఖరరెడ్డి, మేకల సారంగపాణి, బండా కార్తీకరెడ్డి బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ మాట్లాడారు. దేశ విభజన సమయంలో జరిగిన మరణహోమం నిజాలను గత ప్రభుత్వాలు దాచి పెట్టి చరిత్ర వక్రీకరించాయని మండి పడ్డారు. గత చేదు నిజాలను భావితరాలకు అందించడానికి వీలుగా మౌన ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణమూర్తి, నరేష్, అనిల్, రాజు, ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై వైద్యులకు శిక్షణ

రాంగోపాల్‌పేట్: అసంక్రమిత వ్యాధులపై హైదరాబాద్ జిల్లాలోని వైద్యులకు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. సోమవారం మొదటి రోజు శిక్షణ కార్యక్రమాన్ని సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఆయన ప్రారంభించారు. ఈ నెల 17, 21, 22 తేదీలలో వైద్యులు, వైద్య సిబ్బందికి మధుమేహం, రక్తపోటు, కేన్సర్ వంటి జీవన శైలి వ్యా.ధులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అశ్రితారెడ్డి, జిల్లా వ్యాధి నిరోధన టీకాల అధికారి డాక్టర్ శ్రీకళ, రుక్మారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ మోసాలను ఎండగడతాం

కంటోన్మెంట్: అబద్ధాల బీజేపీ బండారాన్ని సోషల్ మీడియా బట్టబయలు చేశామని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ అన్నారు. బీజేపీ 100 అబద్ధాల పేరిట తాను రూపొందించిన ప్రత్యేక సీడీ, పుస్తకాన్ని సోమవారం మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ.. సోషల్ మీడియా వేదికగా బీజేపీ ప్రజలను పెద్ద ఎత్తున తప్పుదోవ పట్టిస్తోందన్నారు. ఈ అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. బీజేపీ అగ్రనేతలతో సహా కీలక పదవుల్లో ఉన్న వ్యక్తులు వివిధ సందర్భాల్లో ఇచ్చిన వాగ్దానాలు, హామీల వీడియోలు, వాస్తవ పరిస్థితులను వివరిస్తూ రోజుకో వీడియో విడుదల చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఈ సీడీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బీజేపీ మోసాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్లు, టీఎస్‌టీఎస్ చైర్మన్ పి. జగన్మోహన్, సతీష్ రెడ్డి, దినేశ్ చౌదరి పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకం అందజేత

రసూల్‌పురా: నగరంలో జరిగిన 11వ జాతీయ కుంగ్‌ఫూ–కరాటే ఛాంపియన్ షిప్‌లో రసూల్‌పురా కట్టమైసమ్మ బస్తీకి చెందిన ఎం. సాయి కుమార్ మొదటి బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవరెడ్డి సోమ వారం సాయికుమార్‌తో పాటు కోచ్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం రూ. 10 వేల నగ దు ప్రోత్సాహాన్ని అందజేశారు.

సట్టా ఆడుతున్న పలువురి అరెస్టు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో సట్టా ఆడుతూ యువకులు పట్టుబడ్డారు. సోమవారం సీతాఫల్‌మండి రైల్వే ఫ్లైఓవర్ కింద (రవీంద్ర నగర్ వైపు) సట్టా ఆడుతున్నట్లు గుర్తించిన పోలీసులు పది మందిని అరెస్ట్ చేసి రూ.15,360 నగదు ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిర్వాహకులతో పాటు పది మందిపై కేసు నమోదు చేశామన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

సనత్‌నగర్: ఉద్యోగం లేదన్న మనస్తాపంతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం గుత్ప గ్రామానికి చెందిన నితిన్ (21) ఉద్యోగాన్వేషణలో ఆరు నెలల క్రితం ఎస్సార్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్న వరుసకు సోదరుడైన యశ్వంత్ వద్దకు వచ్చాడు. హాస్టల్ గదిలో ఉంటూ స్పోకెన్ ఇంగ్లిష్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. రాపిడో డ్రైవర్ అయిన యశ్వంత్ విధుల్లో భాగంగా ఈ నెల 12న బయటకు వెళ్లి మరోసటి రోజు ఉదయం వచ్చాడు. గదిలో ఉన్న నితిన్ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చి కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్–2023

సనత్‌నగర్: బేగంపేట సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాలలో సోమవారం'ఫ్రెషర్స్–2023' ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన మిస్ ఫ్రెషర్స్ పోటీల్లో పాల్గొనేందుకు యువతులు ఆసక్తి కనబరిచారు. అమేలియా వినోనా రాజ్ మిస్ ఫ్రెషర్స్ టైటిల్ (యూజీ) గెలుచుకోగా, అస్మా ఆఫ్రీన్ మిస్ ఫ్రెషర్స్ టైటిల్ (పీజీ)ని గెలుచుకున్నారు. అలాగే సజ్దా సుల్తానా, జయంతి శర్మ, రూపికా హీరేకర్, ధ్వని అగర్వాల్, మానసి షాజీలు ఇతర టైటిళ్లకు విజేతలుగా నిలిచారు.